ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.06.2026 సమయం:19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆరు రోజుల ఫ్రాన్స్ , స్లోవేకియా పర్యటన నిమిత్తం ఈరోజు బయలుదేరి వెళ్లారు.

2. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో గత 12 ఏళ్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ఉపాధి కల్పనపై దృష్టి సారిం చామని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈరోజు చెప్పారు.

3. అస్సాం, జోర్హాట్ వైమానిక స్థావరంలో ఈ ఉదయం జరిగిన **AN32** రవాణా విమానం ప్రమాద ఘటనలో భారత వైమానిక దళానికి చెందిన ఐదుగురు సిబ్బంది మరణించారు.

4. భారత్, ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య ధర్మశాలలో జరుగుతున్న వన్డే మ్యాచ్ లో ఆఫ్ఘాన్ 12 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 110 పరుగులతో ఆడుతోంది.

## FUR. REV. PM-DEPARTURE

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆరు రోజుల ఫ్రాన్స్ , స్లోవేకియా పర్యటన నిమిత్తం ఈరోజు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. భారత వ్యూహాత్మక విధానంలో ఫ్రాన్స్‌కు ప్రత్యేక స్థానముందని, ఈ పర్యటన ద్వారా ఇరుదేశాల ఆర్థిక , సాంస్కృతిక బంధాలు మరింత బలపడతాయని అన్నారు. రేపు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి 'భారత్ ఇన్నోవేట్స్ ' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అనంతరం స్లోవేకియా కు బయలుదేరి

వెళ్తారు. అక్కడ అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని , ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోలతో చర్చలు జరుపుతారు. ఈ పర్యటన ఐరోపాతో భారత దేశ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పటిష్ఠం చేస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈనెల 16, 17 తేదీల్లో ఫ్రాన్స్‌లో జరిగే జీ-7 సదస్సులో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారు. కాగా, భారత్ వరుసగా 8వ సారి ఈ సదస్సుకు ఆహ్వానం అందుకుంది. చివరగా జూన్ 18న ప్యారిస్‌లో 'వివాటెక్ 2026' సదస్సుకు హాజరై, అక్కడి ప్రవాస భారతీయులతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశమవుతారు.

NSD

## PM SLOVAK VISIT

కాగా, నరేంద్రమోదీ తొలి స్లోవేకియా పర్యటన నేపథ్యంలో బ్రాటిస్లావా లోని ప్రవాస భారతీయులు మోదీకి స్వాగతం పలికేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ చారిత్రాత్మక పర్యటనను పురస్కరించుకుని సాంస్కృతిక ప్రదర్శనలు , నృత్య కార్యక్రమాలు , చిత్రలేఖన ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా స్లోవేకియాలో భారత రాయబారి అపూర్వ శ్రీవాస్తవ మాట్లాడుతూ ... ఈ పర్యటన పట్ల ప్రవాస భారతీయుల్లో పండగ వాతావరణం నెలకొందని తెలిపారు.

NSD

## GADKARI 12 YEARS

మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ఉపాధి కల్పనపై కూడా రవాణా మంత్రిత్వ శాఖ దృష్టి సారిస్తోందని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం సాధించిన ఘనతలు , అభివృద్ధి పనులపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గడ్కరీ మాట్లాడుతూ... రోడ్డు, రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా డ్రైవింగ్ శిక్షణ కేంద్రాలను కూడా ఏర్పాటు చేసిందని తెలియజేశారు. గత 12 నెలల్లో ప్రధానమంత్రి జన్ ధన్ యోజన కింద సుమారు 58 కోట్ల బ్యాంకు ఖాతాలు తెరిచామని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ 60 కోట్ల మంది ప్రజలకు ప్రయోజనం చేకూర్చగా , ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద 11 కోట్ల మందికి ఎల్పిజి కనెక్షన్లు అందజేసినట్లు వెల్లడించారు. పిఎం కిసాన్ సామాన్ నిధి పథకం కింద 11 కోట్ల మంది

రైతులు వార్షికంగా ఆర్థిక సహాయాన్ని అనుకుంటున్నారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నాగపూర్ - హైదరాబాద్ ఎ క్స్ ప్రెస్ వే రెండు నగరాల మధ్య మూడున్నర గంటల ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుందని గడ్కరీ తెలియజేశారు.

NSD

**రాజ్ నాథ్ సింగ్:**

మారుతున్న యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. హైదరాబాద్ సమీపంలోని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఈరోజు జరిగిన 217వ కోర్సు కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌ను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ... శాస్త్ర సాంకేతికతలో వచ్చిన వృద్ధి కారణంగా యుద్ధ స్వరూపంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని చెప్పారు. సైనికులు , ఆయుధాలు మాత్రమే యుద్ధంలో పాల్గొనే రోజులకు కాలం చెల్లిందనీ... ప్రస్తుతం రాడార్లు , ఉపగ్రహాలు, డ్రోన్లు, రోబోటిక్ వ్యవస్థలు యుద్ధ వ్యూహంలో భాగమయ్యాయని వివరించారు.

బైట్ ... రాజ్ నాథ్ సింగ్

- MSM/RNU/ HYD

**IAF - AN32 CRASH**

అసెంబ్లీ జోర్హాట్ వైమానిక స్థావరంలో ఈ ఉదయం విమాన ప్రమాదం చోటుచేసుకుంది. భారత వైమానిక దళానికి చెందిన **AN32** రవాణా విమానం ప్రమాదానికి గురైంది . ఈ ఘటనలో ఐదుగురు సిబ్బంది మరణించారు. దీనిపై భారత వైమానిక దళం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మరణించిన వారి కుటుంబాలకు వైమానిక దళం సంతాపం తెలిపింది. కాగా, ఎం-32 విమాన ప్రమాదంలో వాయు సేనకు చెందిన ఐదుగురు సిబ్బంది మరణించడం పట్ల రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది సేవలు చిర స్థాయిగా నిలిచిపోతాయని రక్షణ మంత్రి పేర్కొన్నారు.

NSD

**SHAH PM**

దేశ వ్యాప్తంగా గత 12 ఏళ్లలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ విద్య , నైపుణ్యం ఆవిష్కరణలు అంకుర పరిశ్రమకు కొత్త సంస్కృతిని అందించా రని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రధానమంత్రి అమలు చేసిన విధానాలతో నేడు భారత్ ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద విద్యా వ్యవస్థ కలిగి ఉందని , కృత్రిమ మేధలో రెండవ అతిపెద్ద మేధో సంపత్తిగా ఉందని , రెండు లక్షల అంకుల పరిశ్రమలతో మూడవ అతిపెద్ద అంకుర పరిశ్రమ వ్యవస్థగా నిలిచిందని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దాదాపు 6 కోట్ల మంది యువత నైపుణ్య అభివృద్ధితో దేశం అపారమైన వృద్ధిని సాధించిందని తెలిపారు. 12 కోట్ల రూపాయల ముద్ర రుణాలు , 300 కు పైగా అంతరిక్ష పరిశ్రమల కల్పనతో , నేటి భారతయువత ఉద్యోగ అన్వేషకులు మాత్రమే కాదని ఉద్యోగల సృష్టికర్తలని అమిత్ షా అన్నారు.

NSD

**PK MISHRA**

దేశంలోని ప్రధాన నగరాలు ఆర్థికంగా, సుస్థిరమైన పర్యావరణం , సామాజిక సమ్మిళితంగా అధునాతన సాంకేతికతో పటిష్టంగా ఉండాలని ప్రధానమంత్రి ప్రధాన కార్యదర్శి PK మిశ్రా అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలోని నిర్వహించిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ స్వర్ణోత్సవ వేడుకలను ఉద్దేశించి పీకే మి శ్రా ప్రసంగించారు. దేశంలోని పట్టణాల అభివృద్ధి , సంస్థల సామర్థ్య బలోపేతంలో NIUA కీలకపాత్ర పోషించిందని చెప్పారు. వేగవంతమైన ఆర్థిక అభివృద్ధి, విస్తరిస్తున్న మౌలిక సదుపాయాలు , డిజిటల్ పరివర్తన , ఆవిష్కరణలు పట్టణీకీకరణతో అ వకాశాలు సృష్టిస్తున్నందున భారత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని మిశ్రా అన్నారు.

బైట్ ... పికే మిశ్రా

NSD

**MP BRICS AGRICULTURE SUMMIT**

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఐదు రోజుల పాటు జరిగిన బ్రిక్స్ వ్యవసాయ సదస్సు ఈరోజు ముగిసింది. సదస్సు ముగింపులో ఆహార భద్రత , రైతుల సంక్షేమం , వాతావరణ అనుకూల

వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయంపై 'ఇండోర్ డిక్లరేషన్'ను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ ... బ్రిక్స్ దేశాలు అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తిలో 42 శాతం వాటా కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సదస్సులో ఐఐటీ ఢిల్లీ , ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మింగ్ సిస్టమ్స్ రీసెర్చ్ సమన్వయంతో డిజిటల్ అగ్రికల్చర్ , ఉమ్మడి పరిశోధనలు , సాంప్రదాయ విత్తనాల రక్షణ , జన్యు వనరుల మార్పిడి కోసం నాలుగు కొత్త సంస్థాగత కార్యక్రమాలను ప్రకటించారు.

NSD

**MP PRADHAN**

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సమ్మేళన్ కార్యక్రమంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో సాగిన 12 ఏండ్ల సుపరిపాలన, పేదల సంక్షేమం సేవా కార్యక్రమాలను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని సంకల్పాన్ని ప్రతి పౌరుడికి చేరవేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అంతకుముందు ఈ ఉదయం ధర్మేంద్ర ప్రధాన్ , మధ్యప్రదేశ్ రాష్ట్ర క్రీడ శాఖ మంత్రి విశ్వాస్ సారంగ్ తో కలిసి షూటింగ్ అకాడమీ సందర్శించి అథ్లెట్లతో ముచ్చటించారు. జాతీయ విద్యా విధానం ద్వారా క్రీడలను కూడా విద్య వ్యవస్థలో కీలక భాగంగా మార్చమని ఆయన చెప్పారు.

NSD

**EVE. CRICKET- IND-AFG ODI**

ధర్మశాలలో భారత్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా , వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన మొదటి మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. కడపటి వార్తలు అందే సమయానికి ఆఫ్ఘనిస్తాన్ జట్టు 12 ఓవర్లలో 110 పరుగులకు 3 వికెట్లు కోల్పోయింది. ప్రస్తుతం ఆట కొనసాగుతోంది. అంతకుముందు,

ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా టాస్ ఆలస్యం కావడంతో ఈ మ్యాచ్‌ను ఇరు జట్లకు 25 ఓవర్లకు కుదించారు. కాగా భారత జట్టు తరఫున హర్ష్ దూబే , గుర్నూర్ బ్రార్ ఈ మ్యాచ్ ద్వారా తమ వన్డే కెరియర్ ను ప్రారంభిస్తున్నారు.

NSD

**SHAH MEETING**

కేంద్రం మంత్రి అమిత్ షా అధ్యక్షతన ఈరోజు న్యూఢిల్లీలో దేశ జనాభా మార్పులపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సరిహద్దు జిల్లాల్లో జనాభా మార్పులపై అధ్యయనం చేయాలని సంబంధిత కమిషన్ ను అమిత్ షా ఆదేశించారు. ఈ అంశాలను అంచనా వేసేందుకు సరిహద్దు ప్రాంతాలు, మెట్రో నగరాలు, పారిశ్రామిక పట్టణాలను సందర్శించాలని అధికారులకు సూచించారు.

NSD

**TAPAN DP-I 13-06-2026**

**FUR. REV. PM-DEPARTURE STATEMENT (WITH VC)**

Prime Minister Narendra Modi has left for France and Slovakia for his six day visit. In his departure statement, Mr Modi highlighted that France has a special place in India's strategic vision. Mr Modi said the focus of the visit will be on boosting economic as well as cultural linkages between India and France. **He added that the visit will energize India's Strategic Partnership with the European Union, of which Slovakia is an important and valued member.**

**V/C-AKSHIT**

The Prime Minister will inaugurate Bharat Innovates along with the French President Emmanuel Macron tomorrow. He said that this landmark event, being held against the backdrop of the India-France year of Innovation. Mr Modi said that it will connect India's most promising start-ups with global investment and serve as a major accelerator for innovations emerging from India's higher education ecosystem. Following this, Mr Modi will depart from Nice to Slovakia tomorrow for a two-day visit. He noted that this historic visit builds on the strong momentum in the

bilateral relationship of both the countries. Prime Minister Modi will meet Slovakian President Peter Pellegrini and Prime Minister Robert Fico in Bratislava. He noted that the visit will energize India's Strategic Partnership with the European Union, of which Slovakia is an important and valued member. After concluding his visit to Slovakia, Mr Modi will travel to Evian, France where he will participate in the G7 Summit on 16th and 17th of this month. The Prime Minister emphasized that India’s presence at the G7 reflects the trust India's partners place in the country's growing global profile. Mr Modi said that this is the 8th consecutive G7 Summit to which India has been invited. Finally, the Prime Minister will conclude his visit in Paris on 18th June where he will attend the VivaTech 2026 alongside French President Emmanuel Macron. The Prime Minister said that he is looking forward to meeting the members of the vibrant Indian community in Paris. The Prime Minister expressed confidence that these visits will reinforce India’s deepening engagement with both Europe and the G7, and showcase India's steadfast commitment to expanding the horizon of its partnerships with the continent and beyond.

**AKSHIT/1250**

**SANJIO EP-I 13.06.2026**

**REV SHAH - PM**

Union Home Minister Amit Shah today said that Prime Minister Narendra Modi has nurtured a new culture of education, skills, innovation, and startups across the country over the past 12 years. In a social media post, Mr Shah said that the various policies undertaken by the Prime Minister has **led India to** the world's second-largest higher education network. He added the country has also emerged as the second-largest AI talent pool, and, with over 2 lakh startups and as the third-largest startup ecosystem. The Home Minister said that under the leadership of Prime Minister Modi, the country has also witnessed immense growth with skill development of over 60 million youth. In addition, more than 120 million Mudra loans, and over 300 space startups stand as proof that today's youth are not job seekers, but job creators. Mr Shah further noted that with over 12 hundred universities including IIT and AIIMS, more than one thousand Khelo India Centres, and 34 State Centres of Excellence, the youth are also setting new benchmarks in the field of sports.

**<><>AKSHIT/ARZOO/1726**

**SANJIO:NAVNEET EP-I 13.06.2026**